# తెలంగాణ తేజ

పబ్లికేషన్స్ : తెలంగాణ

National telugu Daily





సంపుటి : 19 సంచిక : 216 గురువారం 1-05-2025 Chief Editor : L. Swamy Rao పేజీలు : 6+ 8 వెల : 2


# సమ్మె ఆలోచన విరమించుకోండి

**- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది - సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే**

**- గత అప్పలకు వడ్డీల కోసం అప్పలు చేస్తున్నాం - మేడే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మే1:** ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం





చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

**వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ**

**హాజరైన చిత్రరంగ ప్రముఖులు**



**ముంబయి,మే1:** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం**




**న్యూఢిల్లీ,మే1:** ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

**58 వేల కోట్ల విలువైన పనులకు మోడీ శంఖుస్థాపన**

**భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం**

**అమరావతి,మే1** ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం జరగనుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ఇది ప్రాంభం కానుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోడీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశర చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు.

# కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

**ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు**



**హైదరాబాద్,మే1:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

### బలగాల ఆత్మస్థైర్యం దెబ్బతీస్తారా

**పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం**

**న్యూఢిల్లీ,మే1:** వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి.


విలేకరులు కావలెను...

తెలంగాణ తేజ

తెలుగు జాతీయ దినపత్రిక

తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాల నుంచి

తెలంగాణ తేజ తెలుగు జాతీయ దినపత్రికకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మరియు మండల రిపోర్టర్లు కావలెను..

Follow : www.telanganateja.com

సంప్రదించాల్సిన నంబర్ :

90006 88122

voice for the better society

# హుజురాబాద్‌లో జూనియర్ సివిల్ జడ్జి బత్తుల మానసకు ఘన సన్మానం.



**తేజ న్యూస్ హుజురాబాద్, మే 1:** స్థానిక విద్యానగర్‌కు చెందిన కీర్తిశేషులు బత్తుల మల్లేష్, నర్మద గార్ల ముద్దుబిడ్డ బత్తుల మానస ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా గురువారం ఆమెను బీసీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చందుపట్ల జనార్ధన్, సొల్లు బాబు, సందేల వెంకన్న తదితరులు మాట్లాడుతూ, పద్మశాలి కులానికి చెందిన మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నిక కావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక న్యాయమూర్తిగా ఆమె నిరంతరం న్యాయం కోసం పోరాడుతూ, అణగారిన వర్గాల ప్రజలకు సరైన న్యాయం అందేలా తనవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొనాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో మానస తల్లి బత్తుల నర్మద, సోదరులు బత్తుల మనోజ్, బత్తుల అర్జున్, బత్తుల ఉమాదేవి, కట్కూరి రాజేందర్, సంకోజుల రాజయ్య, గోస్కుల మధుకర్, మామునూరు ప్రవీణ్, తాటిపాముల కనకయ్య, సబ్బని రాజేందర్, కామెర లక్ష్మణ్, ఆకునూరి అచ్యుత్, పోగు సమ్మయ్య మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.






# జగిత్యాల జిల్లా నుండి మహిళా అగ్రికల్చర్ కళాశాల తరలింపును ఉపసంహరించుకోవాలి

## - విద్యార్థి సంఘాల నాయకులు - లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం

## జగిత్యాల జిల్లా విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**తెలంగాణ తేజ ( మే 01 ధర్మారం ప్రతినిధి) :** జగిత్యాల జిల్లా నుండి మహిళా అగ్రికల్చర్ కలశాలను తరలించాదన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం రోజు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ అగ్రికల్చర్ కళాశాలను జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసింది. అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో జిల్లాలో అగ్రికల్చర్ మహిళా కళాశాల ఏర్పాటయిందనీ ఈ మేరకు వెల్గటూరు మండలంలోని స్తంభంపల్లి వద్ద శాశ్వత భవన నిర్మాణానికి 70 ఎకరాల స్థలాన్ని సైతం గుర్తించడం జరిగిందని అన్నారు. అప్పటివరకు తరగతులు కొనసాగించేందుకు వీలుగా విద్యా సంవత్సరాన్ని మొదలుపెట్టేందుకు తాత్కాలికంగా కోరుట్లలోనీ ప్రభుత్వ భవనంలో తరగతులను ప్రారంభించి కొనసాగించారని తెలిపారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న ఇక్కడికి ప్రాంత ప్రజలకు, ఇక్కడి విద్యార్థినిలు వ్యవసాయ విద్యను అభ్యసిస్తూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉండేది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఇక్కడి కళాశాలను సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమయిందని దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇది జగిత్యాల జిల్లా అభివృద్ధికి నిరోదకం , ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం అని అన్నారు. AISFజిల్లా కన్వీనర్ అక్రమ్ మాలిక్ మాట్లాడుతూఈ ప్రాంతానికి మీరు అదనంగా యూనివర్సిటీ, విద్యాసంస్థలు, పరిశ్రమలను తీసుకువచ్చి నెలకొల్పల్సింది పోయి .. ఇప్పటికే ఉన్న కళాశాలను మరోచోటికి తరలించడం దుర్మార్గం అని అన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరి ంచుకోవాలి లేదంటే మరింత ఉధృత పోరాటానికి కార్యచరణ సిద్ధం చేస్తమని అన్నారు %SFI జగిత్యాల కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూకళాశాల ఇక్కడే కొనసాగితే ఇక్కడి ప్రాంత బాలికలు ఎక్కువమంది



వ్యవసాయ విద్య అభ్యసించేందుకు అవకాశం ఉంటుంది తద్వారా ఇక్కడి ప్రాంతంలో వ్యవసాయంలో నూతన ఒరవడులు, సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంచేందుకు పరిశోధనలు పెరుగుతాయని అన్నారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంశి మాట్లాడుతూగత ప్రభుత్వంలో నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ దూరదృష్టితో.. ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం కళాశాల మంజూరు కోసం కృషి కృషి చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఇప్పటికే కొనసాగుతున్న కళాశాలను బయటకు తరలించేందుకు సిద్ధం కావడం ఇక్కడే ప్రజా ప్రతినిధుల చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. మాదిగ ఫెడరేషన్ %మీఖీ% జిల్లా అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూప్రగతి నిరోధక, అభివృద్ధి రహిత నిర్ణయాన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలి అన్నారు. మైనారిటీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు షోహెల్ మాట్లాడుతూగ్రికల్చర్ మహిళా కళాశాల తరలింపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు మేధావులు విద్యార్థి సంఘాలు రైతులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల తో కలిసి మా పోరాటాన్ని ఉధ్ధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ , నాయకులు %చీ% వెంకటేష్ ,విద్యార్థి సంఘాల నాయకులు రాజు ,నరేష్, ప్రతాప్, మధు, రాకేష్ ,మనోహర్, గంగాధర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



**తేజ న్యూస్ ( కరీంనగర్)**
నగరంలోని ముప్పై అయిదవ డివిజన్ శ్రీనగర్ కాలనీలో మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక మాజీ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి మరియు మహిళా సమాఖ్య సభ్యుల కోరిక మేరకు సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి ఈరోజు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,నేతికుంట యాదయ్య,సరిల్ల ప్రసాద్,పిట్టల శ్రీనివాస్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్, మహిళా సమైఖ్య సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఆర్పి విజయ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హొంగార్డ్ అరెస్ట్

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**
సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌ను ఏసీబీఅధికారులు గురువారం తనిఖీ చేశారు. కేసు తొలగింపునకు లంచం డిమాండ్ చేసినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆధ్వర్యంలో అధికారులు ఈ దాడులు నిర్వహించారు. ఘటనలో పోలీస్ హొంగార్డు సంతోష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు .ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలప్రకారం..హైదరాబాద్‌కు చెందిన ఫిర్యాద దారుడు వ్యక్తిగత పనుల నిమిత్తం దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లచ్చపేట నుంచి మిరుదొడ్డి మీదుగా హైదరాబాద్ కు వెళుతున్న క్రమంలో మిరుదొడ్డి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి స్థానికుడైన రాజు వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో అదే రోజు రాజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే క్రమంలో హొంగార్డు సంతోష్ ఫిర్యాదుదారుడు %-% రాజు పరస్పర సమ్మతితో వ్యవహారం సర్దుబాటు (కాంప్రమైజ్) చేస్తానన్నారు. ఇందుకుగాను రూ.15వేలు లంచం ఇవ్వాలని హొంగార్డు సంతోష్ గౌడ్ ఫిర్యాదారుడు ని డిమాండ్



చేశారు. రూ. 10 వేలకు కు ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం అడగడం దానిపై అసంతృప్తి చెందిన అమీర్ ఏసీబీ అధికారులను ఆశ్రయిం చాడు. అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఒప్పంద ప్రక్రియలో హొంగార్డు సంతోష్ రూ.2 వేలు స్వీకరించారు. మిగతా రూ.8 వేలలో పరోక్షంగా ముట్టజెప్పాలని సూచించారు. అందులో గ్రామానికి చెందిన హొటల్ నిర్వాహకుడికి రూ.2 వేలు, మద్యం దుకాణ కార్మికుడికి రూ.3 వేలు, ద్విచక్ర వాహన మరమ్మత్తుదారుకు మరో రూ.3 వేలు రాజుకు ఇవ్వాలని సూచించారు. మిగిలిన రూ. 2 వేలు ఫిర్యాదుదారుణ వద్ద ఉన్నాయి. లంచం వ్యవహారంలో ముగ్గురిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని మిరుదొడ్డి స్టేషన్ లో విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు హొంగార్డు సంతోష్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# అట్టహాసంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కాపీల్ 7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**దిగ్విజయం చేయండి**

**ఆదర్శ యూత్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్ బొంగొని**

**వేసవి సెలవులు పురస్కరించుకొని**



**శంకరపట్నం01మే(తెలంగాణ తేజ న్యూస్)**
మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ కేశవపట్నం హైస్కూల్ మైదానంలో కాపీల్ 7 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభం కావడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ క్రీడాకారుడు అనిల్ ఏనుగుల పరిచయ కార్యక్రమం చేసుకోగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ టాస్ వేసి ప్రారంభించడం జరిగింది. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదప డతాయని యూత్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మోయిన్, నాయకులు గోడిషాల ప్రవీణ్ గౌడ్ , బొంగోని చందు,. మధుకర్ సాయి యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు

# యువత రక్షే దేశానికి బలము

## MLC వాణి దేవి



**తెలంగాణా తేజ న్యూస్ ( సైదాపూర్)**
డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా ఈరోజు సైదాపూర్ మండలంలో వెన్నంపల్లి, సోమారం, లక్ష్మన్నపల్లి, ఆరెపల్లి, ఎక్లాస్పూర్, దుద్దెనపల్లి గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కొనసాగింది. దుద్దెనపల్లిలో జరిగిన అవగాహన సభలో %మీజ% వాణి దేవి పాల్గొని ప్రసంగించారు. స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా ఆరోగ్యమైన యువతనే దేశాన్ని కాపాడే శక్తిగా మలుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి యువకులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత మత్తుకు దూరంగా ఉండి స్వయంగా ఎదిగి, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యమవ్వాలని పిలుపునిచ్చారు. మత్తుకు బానిసలై యువత మృత్యువుకు లోనవడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని, యువత లేని దేశం వృద్ధుల దేశంగా మారిపోతుందని ఆమె హెచ్చరించారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్క వారసులైన మన మహిళలు డ్రగ్స్ వంటి మత్తు వ్యసనాలపై పోరాటం చేసి, గ్రామాల్లోకి వాటిని రానివ్వకుండా యువతను రక్షించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి, జేపీసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, జెఎసి కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, జేపీసీ మండల మహిళ నాయకురాలు గాండ్ల పద్మ, బిసి సంఘం నాయకులు వేముల జగదీష్, పెట్టం కుమారస్వామి, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, తాళ్ల పెల్లి ప్రభాకర్, పోలు ప్రవీణ్, సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, కుమారస్వామి, రాజిరెడ్డి, సుమారపు రాజయ్య, తాటి పెల్లి యుగంధర్, మట్టెల రవీందర్, ఆడేపు రాజేందర్, సొమ్ము రజిత, పి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం భారిన పడిన వారికి ఆపద్బంధు ముఖ్యమంత్రి సహాయనిధి

## చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**తేజన్యూస్ (కరీంనగర్)**
వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో జడగల సాయిప్రియా, బిజిలీ సౌజన్య,తప్పట్ల అనిత,ఖాసీమ్ బీ, శామీ సుల్తానా, ఫారహీన్, షాజియా,కర్రె అమన్,తప్పట్ల లచ్చయ్య,దొమ్మాటి రాజాయ్య,దాసరి రాజు,పెనుకుల సాయికిరణ్,సైద్ జహీర్ అహ్మద్,కొంకటి మహేష్,నిమ్మల శ్రీనివాస్,మీస రాజేశ్వరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్తపురం రమేష్,షెహన్షా,మాసూమ్ ఖాన్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నం నూతన తహసీల్దార్ గట్టు రమేష్ బాబు



**శంకరపట్నం01మే(తెలంగాణ తేజ న్యూస్**
మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా జిల్లా పాలన అధికారి పమేలా సత్పతి ఇటీవలే సాధారణ బదిలీలు చేయగా గురువారం రోజున శంకరపట్నం నూతన తాసిల్దారుగా గట్ల. రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ బత్తుల. భాస్కర్ హుజురాబాద్ ఆర్డీవో ఆఫీస్ కి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ కట్ట. పార్థసారథి, ఆర్ఐలు ఏ. బాలకృష్ణ, ఎస్. ప్రత్యూష , సీనియర్ అసిస్టెంట్ రహీం, కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు, మండల వాసులకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని రమేష్ బాబు తెలిపారు.

# సిపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుక

**చర్ల, మే 01**

మేడే సందర్భంగా గురువారం చర్ల మండలంలోని సి పీ ఐ గ్రామ శాఖలలో. కార్మిక అడ్డాలలో. చర్ల మండల కేంద్రంలో. సిపిఐ. ఏఐటీయూసీ. అనుబంధ ప్రజా సంఘాలు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్. హమారీ వర్కర్స్ యూనియన్. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సీపీ ఐ ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో చర్లలో డీ జె సౌండ్స్ సిస్టం తో ఆనంద నృత్యాలు భారీ ప్రదర్శన నిర్వహిస్తూ మే డే దినోత్సవంను జరిపారు మొదటగా సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగిర్ల తాతాజీ ఎగరవేశారు. అనంతరం. ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజి మాల్యాద్రి ఏఐటియుసి . పథకాన్ని ఎగరవేశారు. అనంతరం. చర్ల బస్టాండ్ వద్ద. ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి నూక పోతయ్య ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని. ఏఐటియుసి. అరుణ పతాకాన్ని పింగళి రాము. ఎగరవేశారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని. సాయిల తిరుపతిరావు ఎగరవేశారు.. అనంతరం. మెయిన్ సెంటర్లో. గల హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటియు సి పథకాన్ని. రవి ఏక య్య ఎగరవేశారు. అలాగే తిప్పాపురం లో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని నూప మో తిర్ ఎగరవేశారు. పెద్ద ముసలేరు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. పాలవంచ రామారావు ఎగరవేశారు. నాయక కొత్తూరు బెస్ట్ కొత్తూరులో. పాలెం సత్యనారాయణ. మునిగిల రామారావు ఎగరవేశారు. తేగడలో. ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని. కోడి రెక్కల రాజారావు ఎగరవేశారు. తేగడలోని ఏఐటియు సి పతాకాన్ని. వాసం నాగేశ్వరావు ఎగరవేశారు. కుదునూరులో ఏర్పాటు చేసిన రుణ పథకాన్ని కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణలు ఎగరవేశారు. కలివేరులు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. నాని పెళ్లి భద్రం మల్లం నాగేశ్వరరావు ఎగరవేశారు. ఏఐ టీయు సీ అరుణ పథకాన్ని. ఉప్పులూరు రాంబాబు ఎగరవేశారు ఈ. యొక్క. మేడే ఉత్సవాల ప్రదర్శన. భారీ ఎత్తున. చర్ల నలుమూల. నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో. సిపిఐ నాయకులు. జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల మండల





కార్యదర్శి రూప పోతయ్య.నూప తిరుపతిరావు పాలవంచ రామారావు పాలెం సత్యనారాయణ మునిగిల రామారావు కోడి రెక్కల రాజారావు మల్లన్న నాగేశ్వరరావు నాని పెళ్లి భద్రం కట్టం నాగేశ్వరరావు ఉప్పులూరి వెంకట నరసమ్మ ఉప్పులూరి నాగరాజు సిరిగిరి దుర్గారావు కోటి ముచ్చర్రావు చల్లా లక్ష్మీనారాయణ గుంజి మాల్యాద్రి సాయిల్ తిరుపతిరావు నంబూరి నాగేశ్వరరావు అనిల్ రాజేష్ వెంకట్రావు సత్యనారాయణ ఆదినారాయణ రవి ఏకయ్య రాము నరసింహారావు రమణయ్య మహేష్ తేజ.. బిల్డింగ్ వర్కర్స్. హమాలి వర్కర్స్. పెయింటింగ్ వర్కర్స్. యూనియన్ల నాయకత్వం. సిపిఐ నాయకత్వం. తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**చర్ల, మే 01**

చర్ల మండలంలో గురువారం భారతీయ జనతా పార్టీ. కార్యాలయం నందు మండల అధ్యక్షులు నూప. రమేష్అధ్యక్షతన మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడమైనది.జనగణనలో కులగణననుచేర్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు అని 1931 తర్వాత దేశ చరిత్రలో ఇదే తొలిసారి కేంద్రం కులగణనపై స్పష్టమైన ప్రకటన చేసింది అని దేశంలోని అనేక వర్గాలకు ఈ నిర్ణయం న్యాయాన్ని చేకూర్చనుంది అని సమాజంలోని వాస్తవిక పరిస్థితులను పసిగట్టి, సముచిత ప్రాతినిధ్యం కల్పించే మార్గాన్ని ఇది తెరిచినట్టే అని అన్నారు .ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో సుమారు 55% జనాభా ఓబీసి లు ఉన్నారన్న అంచనాలున్నా, వారి స్థితిగతులపై అధికారిక గణాంకాలు లేవు అని పేదలు, వంచిత వర్గాల డేటా లేనిది, విధానాలు లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి అని అన్నారు . ఈ నేపథ్యంలో కులగణన వాస్తవాల వెలుగులోకి తీసుకురానుంది అని ఈ నిర్ణయం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల దాకా చేరే అవకాశం ఉంది



అని నిస్సందేహంగా ఇది సామాజిక సమతా సాధనలో మైలురాయి అని దీనివల్ల వృద్ధి, ప్రగతిలో భాగస్వామ్యం కల్పించే మార్గాలు విస్తృతంగా మారనున్నాయి అని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్. బాబా పాహీం. జిల్లా కార్యవర్గ సభ్యులు. గూనూ రు రమణ. సీనియర్ నాయకులు. బత్తుల వెంకటేశ్వర్లు. బంధం మధు. శ్రీనివాస చారి. ఈర్ప సుబ్బారావు. కుప్ప మాధవరావు. సుక్క శివ. విశ్వనాథం ఏర్పాటు ఈ ఈర్ప.జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే..



**ఎల్కతుర్తి, మే 01**

భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ అధ్యక్షతన జరిగినాయి. అనంతరం ఏ ఐ టి సి జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరపు రాజ్ కుమార్ జెండా ఆవిష్కరించారు.సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ చికాకు నగరంలో పెట్టుబడిదారీ వర్గానికి కార్మిక కర్షక వర్గానికి జరిగిన పోరాటంలో ఎంతోమంది అమరులైనరని ఆయన అన్నారు. ఆ అమరుల రక్తపు మడుగుల నుంచి ఎత్తిన జెండానే ఎర్రజెండా ఈ ఎర్ర జెండాకు కర్షకులుక సుత్తి కార్మికులకు కొడవలి దీన్ని చిన్న హెూమ అని ఆయన అన్నాడు కార్మికులు కర్షకుల అనునిత్యం పని దినాలను 18 నుంచి 20 గంటల దాకా అప్పుడు పని చేసేవారు దీన్ని కార్మికులు దినోత్సవం నాడు 24 గంటలకు ఎనిమిది గంటలు పని దినాలు ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటలు నిద్ర అనే నినాదాన్ని తీసుకొచ్చినారు.ఈ మేడే ఉత్సవాలు



మండల కేంద్రంతో పాటు గోపాల్పూర్ జిలుగుల పెంచికలపేట జీవుల జగన్నాథపురం కేశపూర్ తదితర గ్రామాలలో మేడే ఉత్సవాలు జరిగినయి.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మరి శ్రీనివాసు, మండల కార్యవర్గ సభ్యులు తండమండయ్య, యంజాల పోశయ్య,సుర మొగిలి,మరిపెల్లి తిరుమల,కర్రె రాజు, జూపాక రవీందర్, బొంత మల్లయ్య, ఆరేపల్లి చంద్రమౌళి, పిన్ రెడ్డి మోహన్ రెడ్డి, పొనగంటి అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

## కెటిఆర్ మేడే శుభాకాంక్షలు

**హైదరాబాద్,మే1:** కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్



వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం.

# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !




కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా…ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం…పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి అర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్ధంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తెలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.



# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

## సన్నాహాల్లో మూవీ బృందం





ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

## శర్వానంద్‌తో మరోమారు

# అనుపమ జోడీ

### సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.





# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

### థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే.

# సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం

### మూబీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు- జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టు-బడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్-టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

printed, published and own by: M.RAMESH, printed at : SATYANARAYANA PRINTERS THILAK ROAD KARIMNAGAR, PIN CODE 505001, TELANGANA STATE
place of publication H.NO: 6-6-288, SHARMANAGAR, KARIMNAGAR, EDITOR : M. RAMESH Cell No : 9000688122 RNI No : AP TEL/ 2008/25563.
Hyderabad Office : 10-2-617 Central Bank colony LB Nagar, Hyderabad- 500 075